క్లుప్తంగా

వైభవంగా విగ్రహ పునః ప్రతిష్ఠ



శివాలయంలో పూజలు చేస్తున్న మంత్రి వనిత

దేవరపల్లి: రామన్నపాలెంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. వేద పండితుల వేదమంత్రలతో స్వామివారి విగ్రహాన్ని గ్రామస్తులు ప్రతిష్ఠించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత ఆలయాన్ని సందర్శించి, స్వామి వారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

జగనన్న బడి బాట ర్యాలీ

గోపాలపురం: రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల హెచ్ఎం కె.ఝాన్సీరాణి పిలుపునిచ్చారు. చెరుకుమిల్లిలో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో జగనన్న బడిబాటపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఝాన్సీరాణి విద్యార్థులతో ప్లే కార్డులతో అందరూ చదవాలి, అందరూ ఎదగాలి నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సీఆర్పీ కొయ్య నాగరాజు, ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వరరావు, నాగవేణి, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

దేవరపల్లి: దుద్దుకూరులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోమలి సతీష్‌ను బుధవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పరామర్శించారు. వైద్య ఖర్చులకు రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు.

ముద్రగడ పద్మనాభాన్ని కలిసిన కాపు జేఏసీ నాయకులు



ముద్రగడ పద్మనాభాన్ని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

తాళ్లపూడి: కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడిలో ఆయన గృహంలో తాళ్లపూడి మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, పెద్దేవంకు చెందిన కాపు జేఏసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట రామకృష్ణ, మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, కాపు సంఘం నాయకులు వనిమిరెడ్డి శ్రీనివాస్, కొలిశెట్టి పరమేశ్వరావు కలిశారు. ముద్రగడను వైఎస్సార్‌సీపీ లోకి వచ్చి కాపులను ఏకతాడిపైకి తీసుకు రావాలని కోరినట్టు వారు తెలిపారు.

ఎస్సీ, బీసీల ఆత్మీయ సదస్సు ఏర్పాట్ల పరిశీలన

పెరవలి: ఈ నెల 9, 10వ తేదీల్లో కానూరులో నిర్వహించనున్న నిడదవోలు నియోజకవర్గ ఎస్సీ, బీసీల ఆత్మీయ సదస్సుల సందర్భంగా అక్కడ ఏర్పాట్లను దగ్గరుండి చేస్తున్నారు. ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా, వచ్చిన వారికి అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆదేశించారు. ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యురాలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గం నుంచి ఎస్సీ సుమారు 25 వేల మంది హాజరవుతారని, బీసీ 35 వేల మంది వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

కల్యాణం.. కమనీయం



శ్రీగోలింగేశ్వరస్వామి వారి కల్యాణం

నిడదవోలు: పట్టణంలోని గోలింగేశ్వరస్వామి వారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి రాజరాజేశ్వరి సమేత గోలింగేశ్వర స్వామివార్ల దివ్య కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పట్టణ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. ఆలయ ఈవో నామా సూర్యప్రకాశరావు, అర్చకులు శ్రీకాకులపు వెంకటేశ్వరరావు, టి.శిరిష తదితనులు పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వర స్వామి కల్యాణం

దేవరపల్లి: స్థానిక పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి వారి కల్యాణం ఆలయ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. భక్తులు అమ్మవారికి, స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు.

ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలి

- జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలి
- పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి వనిత
- కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్



కరిచర్లగూడెంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ చిత్రంలో మంత్రి వనిత



గోపాలపురంలో పార్టీలో చేరిన నాయకులకు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి వనిత

గోపాలపురం: వైఎస్సార్ సీపీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని రాష్ట్ర హోం, విపత్తుల శాఖమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. గోపాలపురంలో బుధవారం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తానని నాయకులు, కార్యకర్తలకు తోడుగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. స్థానిక కూసం రామమోహన్‌రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు కార్యకర్తల సమస్యలపై ఆమె ఘాటుగా స్పందించారు. అందరికీ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం గోపాలపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌రే, జనరేటర్, బ్లడ్‌స్టోరేజి యూనిట్, జనరల్ ల్యాబ్ విభాగాలను ఆమె ప్రారంభించారు. అనంతరం మండలంలోని జగన్నాథపురం, కరిచర్లగూడెం, భీమోలు గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కరిచర్లగూడెంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో రాజమహేంద్రవరం పార్లీమెంటరీ ఇన్‌చార్జి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మంత్రి వనిత పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, నాయకులు కూసం రామమోహన్ రెడ్డి, వెలగా శ్రీరామమూర్తి, శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, సర్పంచ్ పైడి శిరీష, వంగా నారాయణమ్మ, అన్నెపు వెంకటలక్ష్మి వింత ప్రసాద్‌రెడ్డి, ముల్లంగి శ్యామ్‌సుందర్ రెడ్డి, సాలి వేణు, గెల్లా శ్రీను, మండల సచివాలయ కన్వీనర్ తానింకి సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన పార్టీ నుంచి చేరికలు

గోపాలపురం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు బుధవారం మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మంత్రి వనిత పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ, జనసేన పార్టీలపై విసుగుచెంది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారని మంత్రి పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన వారిలో కరి బండి సుబ్బారావు, రాపాక విజయ్, శివ, శ్రీనివాసరావు, సతీష్,శ్రీను, చిన్నశ్రీను, నాగరాజు, బత్తిన రత్నకిషోర్, గొల్లపల్లి అనిల్ రజక, బిస్తాపేట కార్యకర్తలను పార్టీలోకి చేర్పించిన స్థానిక నాయకుల రామమోహన్‌రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, దొమ్మేటి కృష్ణంరాజులను మంత్రి అభినందించారు.

పల్స్ పోలియో పరిశీలన



నల్లజర్ల పీహెచ్‌సీలో పల్స్ పోలియో తీరును పరిశీలిస్తున్న డబ్ల్యూహెచ్‌ఓ బృందం

నల్లజర్ల: మండలంలో పల్స్ పోలియో జరిగిన తీరును డబ్ల్యూహెచ్‌ఓ బృందం బుధవారం పరిశీలించింది. అలాగే ప్రజా ఆరోగ్య వ్యవస్థ పని తీరును టాస్క్‌ఫోర్స్ బృందం పరిశీలించింది. ఒకేరోజు నల్లజర్ల పీహెచ్‌సీలో ఆకస్మికంగా తనిఖీలు జరిగాయి. జాతీయ స్థాయిలో గత మూడు రోజులుగా జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం జరిగిన తీరును స్వయంగా పరిశీలించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బృందం పీహెచ్‌సీకి వచ్చి రికార్డులు పరిశీలించి, అందులో ఉన్న చిన్నారుల ఇళ్లకు వెళ్లి ఆరాతీశారు. ప్రజారోగ్యవ్యవస్థ పనితీరు ఎలా ఉందనే విషయాలను వైద్య, ఆరోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ బృందం దూబచర్లకు వచ్చారు. వారు గర్భిణులు, బాలింతలను స్వయంగా కలసి వారికి అందుతున్న వైద్యసేవలు అడిగి తెలుసుకున్నారు. డీపీఎంఓ డాక్టరు అభిషేక్ ఆధ్వర్యంలో జిల్లా గణాంకాధికారి జె.కుమారస్వామి, డీపీహెచ్‌ఎన్‌ఓ వసంతలక్ష్మి, డేటామేనేజరు శిడగం రామకృష్ణ బృందం దూబచర్ల వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. సీహెచ్‌ఓ ప్రసాదరావు, పీహెచ్‌ఎన్ రాధాకుమారి, పర్యవేక్షకులు అన్నమ్మ, సత్యనారాయణ, ఎం.ఎల్.హెచ్.పి జరీనా, ఏఎన్ఎం సుహాసిని బృందానికి వివరాలు అందజేశారు.

పేదల సొంతింటి కల నెరవేర్చిన జగన్



ఉండ్రాజవరంలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



పశివేదల గ్రామంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ఉండ్రాజవరం: రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఉండ్రాజవరం గ్రామంలో సుదీంద్రబాబు కల్యాణ మండపంలో బుధవారం ఉండ్రాజవరం, పాలంగి, కె.సావరం, సూర్యారావుపాలెం, వడ్లూరు, చివటం, మోర్త, తాడిపర్రు, వెలగదుర్రు గ్రామాల్లో అర్హులైన 1439 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన అందజేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, సుమలత దంపతులు, కుమారుడు వరుణ్‌సాయి, రాజమహేంద్రవరం వైఎస్సార్ సీపీ పార్లమెంట్ గూడూరి శ్రీనివాస్ భార్య రాధిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ వేలిచేటి జానకీరామయ్య, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోఠారి సత్యనారాయణ, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటి అధ్యక్షులు, పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్లు: ఎమ్మెల్యే తలారి

కొవ్వూరు: అర్హత కలిగిన ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా, కులాలు, మతాలకు, వర్గాలకు అతీతంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించారని ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు పేర్కొన్నారు. బుధవారం పశివేదల గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ తుంపల్లి సింహాచలం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నూతంగి రేఖ, వీరమళ్ల నారాయుడు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకులు పరిమి సోమరాజు, వేములపల్లి గోపి, ముప్పిడి విజయరాజు, సొసైటీ అధ్యక్షుడు వేములపల్లి రాముడు పాల్గొన్నారు.

కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా శెట్టిపల్లి

నల్లజర్ల: కాపు రాష్ట్ర జేఏసీ కన్వీనర్‌గా అనంతపల్లికి చెందిన శెట్టిపల్లి శివనాగరాజు నియమితులయ్యారు. తనకు ఈఅవకాశం కల్పించిన కాపు జేఏసీ చైర్మన్ అమ్మశ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

చంద్రవరం, పశివేదలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తలారి



పశివేదలలో సచివాలయ భవనం శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

చాగల్లు: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. బుధవారం చంద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొన్నారు. రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనం, రూ.22.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను జగనన్న కాలనీ వాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మద్దిపాటి శ్రీరామమూర్తి, మద్దిపాటి కొదండరామ్, గుమ్మడి శైలేంద్రరావు, ఎల్లే రాంబాబు, మద్దిపాటి శ్రీనివాసకావు, భట్టు రాజు, మద్దిపాటి వీరరాఘవులు, ఎం. వీర్రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యం

చాగల్లు: మార్కొండపాడు సచివాలయ పరిధిలో కుంకుడుమిల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. తొలుత రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను జగనన్న కాలనీ వాసులకు ఎమ్మెల్యే వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం శ్మశాన వాటికకు వెళ్లడానికి నూతనంగా నిర్మించిన గ్రావెల్ రోడ్డును ఆయన ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ, ఎంపీపీ మట్టా వీరాస్వామి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, సత్యనారాయణ, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

కొవ్వూరు: పశివేదలలో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-1ను బుధవారం ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు ప్రారంభించారు. వైఎస్ ఎంపీపీలు నూతంగి రేఖ, వీరమళ్ల నారాయుడు, సర్పంచ్ తుంపల్లి సింహాచలం, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్య నారాయణ, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు,శ్రీరామ సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

నిడదవోలు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు మండల సమావేశం

గోపాలపురం: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించినట్టు ఎంపీడీఓ కె.రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర హోం, విపత్తుల శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత హాజరవుతారని మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తమ పరిధిలోని అభివృద్ధి పనుల సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

దేవరపల్లి: మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారులు ఎం.తిరుమల దాస్, కేఆర్ఎస్ఎస్ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12(1)సీ ప్రకారం బడుగు, పేద, బలహీనవర్గాల పిల్లలకు అనాథ, హెచ్ఐవీ బాధిత, దివ్యాంగుల పిలలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీనవర్గాల బీసీ మైనార్టీలకు 6 శాతం ఉచిత ప్రవేశం ఉందని ఆయన తెలిపారు. ఉచిత ప్రవేశాలకు ఈ నెల 5 నుంచి 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆయన తెలిపారు. వివరాల కోసం గ్రామ సచివాలయం, మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని వారు తెలిపారు.

షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నిడదవోలు: స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్‌లో వేదికపై శాశ్వతప్రాతిపదికన శ్లాబ్ నిర్మాణానికి రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. రోటరీ గవర్నర్ రావూరి సుబ్బారావు రూ.60 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముళ్లపూడి వెంకట్రావు, నీరుకొండ సుబ్రహ్మణ్యం , బీఎస్‌వీ ప్రసాద్, గంపా వెంకటకృష్ణారావు, ఈదల నాగేశ్వరరావు, కొండేపాటి రామకృష్ణ, చైన్లు రాజా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వ్యవసాయ రంగానికి రూ. 18.89 కోట్ల రుణాలు

సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్



సభలో మాట్లాడుతున్న అధ్యక్షుడు కవల శ్రీనివాస్

దేవరపల్లి: వ్యవసాయ రంగానికి సొసైటీ ద్వారా రూ.18.89 కోట్లు రైతులకు రుణాలు అందజేసినట్టు అధ్యక్షుడు కవల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక సొసైటీ మహాజన సభ నిర్వహించారు. సభలో అధ్యక్షుడు కవల శ్రీనివాస్ మాట్లాడుతూ సొసైటీలో రూ.1.16 కోట్లు సభ్యుల షేర్ ఉండగా, రూ.8.33 కోట్లు డిపాజిట్లు ఉన్నట్టు ఆయన చెప్పారు. డీసీసీబీకి రూ.14.32 కోట్లు చెల్లించాల్సి ఉందని ఆయన వివరించారు. 2024-25 సంవత్సరానికి రూ.7.35 లక్షలు అంచనా బడ్జెట్‌ను సీఈఓ కేఎస్ఎస్ శర్మ ప్రవేశపెట్టగా ఆమోదించారు. సంఘంలో సంవత్సరం పైబడి వేసిన ఫిక్సిడ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీరేటు 7 శాతంపై అదనంగా సీనియర్ సిటిజన్లు, మహిళలకు ఒక శాతం కలిపి 8 శాతం ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. రైతులకు అవసరమైన స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు, బంగారంపై అప్పులు, రైతు నేస్తం, మల్టీపర్పస్ క్యాస్ క్రెడిట్ అప్పులు, ఎరువులు, విత్తనాలు, నిత్యావసర సరకులు వంటి సేవలను అందిస్తున్నట్టు ఆయన చెప్పారు. సొసైటీ అభివృద్ధికి సహకరిస్తున్న రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మంచిలి కాటాక్షం, మాజీ అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్, రైతులు కొండపల్లి దొరయ్య, కడిమి రాజు, ఉండవల్లి కృష్ణారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయాలి



గోపాలపురం పొగాకు వేలం కేంద్రంలో పొగాకును పరిశీలిస్తున్న శ్రీధర్‌బాబు

గోపాలపురం: అంతర్జాయ మార్కెట్‌కు అనుగుణంగా రైతులు పొగాకు ఉత్పత్తి చేయాలని గుంటూరు పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు అన్నారు. గోపాలపురం పొగాకు వేలం కేంద్రం వద్ద బుధవారం వేలం కొనుగోలు కేంద్రంలో నిర్వహించిన పొగాకు కొనుగోళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన రైతుల సమావేశంలో శ్రీదర్‌బాబు మాట్లాడుతూ అంతర్జాయ మార్కెట్‌లో నాణ్యమైన పొగాకు ఉత్పత్తులకు గిరాకీ ఉందన్నారు. ప్రారంభ ధరల కిలో రూ.240 ఉందని రాబోవు రోజుల్లో ధరలు పెరిగేలా చూస్తామన్నారు. రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య, వేలం నిర్వాహణాధికారి అమూల్ డి.శ్యామ్, ఎస్‌జీఓ టి.హేమస్మిత, రైతు నాయకులు , రైతులు పాల్గొన్నారు.